ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 04-01-2026 సమయం 13.10 గంటలు

1. తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లుతో సహా నాలుగు బిల్లులను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

2. మహబూబ్ నగర్ జిల్లాలో తీవ్ర కరవును దృష్టిలో పెట్టుకుని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తక్షణమే అనుమతులు ఇవ్వాలని తెలంగాణ శాసనసభ కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

3. నదీ జలాల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరితో రాష్ట్రానికి నష్టం జరుగుతోందని.. బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు హరీష్ రావు ఈ రోజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

4. రాష్ట్రంలో తూర్పు , ఆగ్నేయ దిశల నుంచి చలిగాలులు వీస్తున్నాయని ఈరోజు, రేపు అక్కడక్కడా పొగమంచు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

Telangana – 4 bills

తెలంగాణ శాసనసభ తెలంగాణ పంచాయతీ రాజ్ (సవరణ) బిల్లు , 2026తో సహా నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లు , ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించే సుదీర్ఘకాలంగా ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను రద్దు చేస్తుంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క , ఈ బిల్లును ప్రవేశపెడుతూ, 1980, 90 దశాబ్దాల్లో జనాభా పెరుగుదల వల్ల తలెత్తిన ఆహార భద్రత , ఉద్యోగాలు, పేదరిక నిర్మూలన వంటి సమస్యలను ఎదుర్కోవడానికి 1994లో ఈ పరిమితిని విధించారని గుర్తు చేశారు. గ్రామీణ తెలంగాణలో మొత్తం సంతానోత్పత్తి రేటు ఇప్పుడు ప్రతి మహిళకు 1.7 పిల్లలకు తగ్గిందని , ప్రస్తుత 1.7 సంతానోత్పత్తి రేటును కొనసాగిస్తే భవిష్యత్తులో రాష్ట్ర జనాభా డివిడెండ్‌పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. అలాగే , తెలంగాణ పంచాయతీ రాజ్ (రెండవ సవరణ) బిల్లు , 2026ను కూడా అసెంబ్లీ ఆమోదించింది, దీని ప్రకారం వనపర్తి మండలంలోని 'జైంతిరుమలాపూర్' పేరును 'జయన్న తిరుమలాపూర్ 'గా మార్చారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన మరో రెండు బిల్లులు , తెలంగాణ (ప్రభుత్వ సేవల్లో నియామకాల నియంత్రణ, సిబ్బంది నమూనా, వేతన నిర్మాణ హేతుబద్ధీకరణ) (సవరణ) బిల్లు , 2026, దాని రెండవ సవరణ కూడా ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి.

----MSL

పాలమూరు రంగారెడ్డి తీర్మానం

మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర కరువును పరిష్కరించడానికి, సుదీర్ఘ జాప్యం వల్ల పెరుగుతున్న వ్యయాన్ని నివారించడానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి తక్షణమే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. అంతర్రాష్ట్ర జల వివాదాలన్నీ పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు,  నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయకూడదని కూడా సభ తీర్మానించింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 3 సంవత్సరాలలో పూర్తి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభకు హామీ ఇచ్చారు, కృష్ణా నది జలాల్లో రాష్ట్ర వాటాకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు.

అంతకుముందు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సహాయంతో కృష్ణా జలాలపై ఒక వివరణాత్మక నివేదికను సమర్పించారు.

-----MSL

ప్రెజెంటేషన్

నదీ జలాల మీద కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఖరితో నష్టం జరుగుతోందంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం తెలంగాణ భవన్ లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. నీటిపారుదల శాఖ మాజీ మంత్రి హరీష్ రావు ఈమేరకు పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే.తారక రామారావు మాట్లాడుతూ.. కేసీఆర్ గురించి ప్రభుత్వం పెద్దలు చెబుతున్నవి అసత్యాలని అన్నారు. శాసన సభలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.

హైదరాబాద్

న్యాక్

నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నిర్మాణ రంగం కోర్సులో ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన అవకాశాలను కల్పిస్తున్నట్లు సంస్థ వైస్ ఛైర్మన్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ ఇంజినీరింగ్ యువతకు ఫినిషింగ్ స్కూల్ , టెక్నీషియన్ కోర్సుల్లో కూడా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు న్యాక్ వెబ్‌సైట్ లో చూడాలని పేర్కొన్నారు.

జీఎస్

బీజేపీ

మున్సిపాలిటీల్లో ఇటీవల విడుదలైన ముసాయిదా ఓటరు జాబితాలో అనేక తప్పిదాలు ఉన్నాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి బీజేపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఆయా అంశాలపై విచారణ చేపట్టాలని.. పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వ్యవహారాల కమిటీ చైర్మన్ మర్రి శశిధర్‌రెడ్డి నేతృత్వంలో పలువురు పార్టీ నేతలు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

డెస్క్

వీబీ జీరామ్ జీ

వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం సంతోషంగా ఉందని ములుగు జిల్లాకు చెందిన నాగరాజు చెప్పారు. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

బైట్ – నాగరాజు

ములుగు

కైట్ ఫెస్టివల్

తెలంగాణ పర్యాటక రంగంలో ప్రత్యేక పాత్ర పోషించే 'అంతర్జాతీయ పతంగులు మిఠాయిల మహోత్సవం – 2026' కు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 13 నుండి 15 వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకల ఏర్పాట్లను పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరు నిన్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్త పర్యాటకులను ఆకర్షించే విధంగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేలా ఈ ఉత్సవ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

జీఎస్

జాగ్రత్తలు

రాష్ట్రంలో మూడు నాలుగు రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలకు తోడు.. పొగ మంచు తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న నేపథ్యంలో ప్రజలు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని కరీంనగర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ సూచించారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ - డా. వెంకట రమణ. ( వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కరీంనగర్ )

కరీంనగర్

మాచన

సిగరెట్, బీడీ, పాన్ మసాలాలపై కేంద్ర ప్రభుత్వం సుంకాలు పెంచడం పట్ల టుబాకో కంట్రోల్ హీరో అవార్డు గ్రహీత , పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డీటీ మాచన రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల ప్రజలు పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందని రఘునందన్ ఆశాభావం వ్యక్తం చేశారు. "ఆరోగ్య భారత్" సాధన దిశగా.. ఇది ఆహ్వానించదగిన పరిణామం అన్నారు.

పీఎన్

తపాలా

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ను , సబ్ పోస్ట్ ఆఫీస్ గా అప్ గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రేపు దీనిని ప్రారంభించనున్న సందర్భంగా జిల్లా తపాలా శాఖ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ వేణు ఆకాశవాణి తో మాట్లాడుతూ.....

బైట్ – వేణు

సిరిసిల్ల

వాతావరణం

రాష్ట్రంలో  తూర్పు, ఆగ్నేయ దిశల నుండి చలి గాలులు వీస్తున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.   ఈరోజు , రేపు రాష్ట్రంలో అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో పొగమంచు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎన్

గిరి ప్రదక్షిణ

పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని పుణ్యక్షేత్రమైన భద్రాచలంలో ఈరోజు ఉదయం భక్తి శ్రద్ధలతో భద్రగిరి గిరి ప్రదక్షిణ నిర్వహించారు.          భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి రామయ్యను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. కాగా        ,  నిన్న సాయంత్రం దేవస్థానం ఆధ్వర్యంలో గోదావరి నదిహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

భద్రాద్రి

యాదాద్రి

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఈ రోజు భక్తులతో కిటకిటలాడింది. సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు.

యాదాద్రి

హిప్నోటిజం

ప్రపంచ హిప్నోటిజం దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నారు. హిప్నాటిజం గురించిన అపోహలను తొలగించి , దాని ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇది ఉద్దేశించబడింది. హిప్నాటిజం ప్రయోజనాలను వివరించడం, దాని గురించి నేర్చుకోవడం , చికిత్సా సాధనంగా దానిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలు ఇవాళ జరుగుతాయి.

జీఎస్

అభ్యంతరాలు

ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ , కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఓటర్ల జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను ఈనెల 8వ తేదీ వరకు స్వీకరిస్తున్నట్లు ఆ మున్సిపాలిటీల కమిషనర్లు గజానంద్ , రాజేందర్ లు పేర్కొన్నారు.

ఇప్పటివరకు ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో  5 అభ్యంతరాలు వచ్చాయని, కాగజ్ నగర్ లో  4 అభ్యంతరాలు వచ్చాయని వాటిని విచారించి అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్లు తెలిపారు.

ఆసిఫాబాద్

కబడ్డీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈసెల 7వ తేదీ నుండి 69వ జాతీయ కబడ్డి పోటీలు జరగనున్నాయి. ఏడూళ్ళ బయ్యారంలో జరిగే ఈ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలు , జాతీయ స్థాయి విద్యా సంస్థల నుంచి జట్లు పాల్గొంటాయి.

భద్రాద్రి

ఎన్కౌంటర్

ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా   ,  బీజాపుర్ జిల్లాల్లో నిన్న జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో ఆరుగురు మహిళలు ఉన్నారు.

డెస్క్